

# త్రయం

-వి.యస్.రమాదేవి

"మీరు.... మిస్ శాంతకదూ" అన్నాడు చిదంబరం.

శాంతవంతు తెల్లబోవడమే అయింది అయినా వెంటనే సంబాళించుకుని.

"ఓహో!.... నాపేరు రాగిణి.... నేను శ్రీనివాస్గారితో పనిచేస్తాను...." అంది.

"ఓ.... మీపేరు తెలుసు.... కాని మిమ్మల్ని ఒక్కసారే చూసాను. అదీ చాలారోజులక్రితం...ఏదోమీటింగులో."

"అవును. శ్రీనివాస్గారు పరిచయం చేసారు."

"ఊఁ.... మీరింకా ఎవరో పలుగు రయిదుగురు ఆడవాళ్ళతో కలిసివుంచుని వున్నారు."

"అవును. వాళ్ళనువదలివచ్చి మీతో మాట్లాడటానికి సావకాశం చిక్కలేదు. దూరంనుంచే నమస్కారంచేసి వూరు కున్నాను."

"అయితే తప్పంతా నాదే కాదుమరి. మీరు కొంచెంసేపు దగ్గరకువచ్చి మాట్లాడివుంటే మర్చిపోయి వుండే వాడ్నికాదు." అన్నాడు చిదంబరం కొ స్త కుదుటపడి.

చిదంబరం. శ్రీనివాస్లాస్తు భవన్లో ఒకరు పెట్రోలియమ్ అండ్ కెమికల్స్లో, మరొకరు ఎడ్యుకేషన్లో జాయింటు సెక్రటరీలుగా వున్నారు. ఒక వూరువాళ్ళు కాకపోయినా, ఒకే చోటచదివి, ఒకే సంవత్సరం వుద్యోగాలలోచేరి, మధ్యలో వుద్యోగాలరీత్యా కొన్నేళ్ళపాటు విడివడినా, మళ్ళీ ఢిల్లీలో ఒకేమినిష్ట్రీలో కాకపోయినా, ఒకే భవనంలో ఉద్యోగాలు చేస్తున్నారు. మధ్యాహ్నం లంచ్ అవర్లో ఇద్దరూ కలుసుకోక తప్పదు. పైన చిదంబరంగదిలోనో లేకపోతే క్రింద శ్రీనివాస్ గదిలోనో. అచిరకాలంలోనే తమది ఆఫీసుల్లో విడివడని జంట"అని పేరుకూడా తెచ్చుకున్నారు. మధ్యలో పదేళ్ళపాటు వాళ్ళు విడిపోవలసి వచ్చింది కనుక ఉద్యోగరీత్యా అనుభవించిన ఎడబాటునంతా పూర్తిగా యిప్పుడే పోగొట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టుగా వుంటుంది వాళ్ళతపన చూస్తూవుంటే. ఎంతైనా ఇద్దరూ జాయింట్ సెక్రటరీలు మీటింగులూ గట్రా ఎక్కువగావుండే ఘరానా వ్యక్తులు కనుక అప్పుడప్పుడు లంచ్ టైములో కలవడం పడుతూ వుండకపోవచ్చు కనుక. ప్రొద్దుటే వాకింగ్కి వెళ్ళినప్పుడు మాత్రం అవకాశం విడువకుండా ఇండియా గేటు దగ్గర కలిసి కాసేపు కబుర్లుచెప్పుకుంటూ వుంటారు. చిదంబరం తన విరహాన్ని శ్రీనివాస్ నుండి దాచలేదు. శ్రీనివాస్ కూడా దాచలేదు. అయితే ఈ మధ్యలోనే ఒక కాంతామణి శ్రీనివాస్ జీవితంలో ప్రవేశించడంతో అతని జీవితం, ప్రవర్తన అయోమయంలో

పడింది. కొంతం విషయంలో తడపా తడపా అయోమయాల్లో పడుతూ వుంటడం శ్రీనివాస్‌కి పరిపాటే. చిదంబరం అందుకు భిన్నుడు కాకపోయినా.

అడపాదడపా ఊహించి తప్పుకుంటూవున్నా అంతగా అయోమయంలో పడడు. బహుశా ఇలాంటి విషయాల్లో అంత సెంటిమెంటల్ కాదేమో మరి.... ఇక శ్రీనివాస్ మాత్రం తలచివరా ములగాల్చిందే.... ప్రస్తుతం రాగిణి అనే ఒకానొక వనిత విషయంలో నానా అవస్థా పడుతున్నాడు. ఆ ప్రసక్తి చూచాయగా తెచ్చాడు ఒకనాటి వుదయం చిదంబరం దగ్గర ఇండియాగేటు వద్ద అయితే ఇదమిద్ధంగా చెప్పలేదు.... అది ప్రేమగాథో కేవలం స్నేహపు గాథో....

వున్నట్టుండి చిదంబరం ఒకరోజున "సరోజ మావక్కయింట్లోకి వచ్చింది. వాళ్ళాయనకి యిక్కడికి బదిలీ అయిందట! విన్నను నీ సంగతి అడిగింది. ఇక్కడే వున్నావని చెప్పాను. నీమీద అప్పటిమక్కువ ఇంకా అలాగే వున్నట్టుగా కనపడింది. మాటల్లో" అన్నాడు

శ్రీనివాస్ సరోజరాక సంతోషించినా, పెళ్ళయిన కొత్తల్లో. భార్యదగ్గర భర్త, భర్తదగ్గర భార్య రహస్యాలేమి వుంచుకోకూడదు, అనే సిద్ధాంతాన్ని అమలులో పెట్టడం సాధ్యం అనుకున్న రోజుల్లో, సరోజా తనకూ మధ్యగల ప్రణయగాథను భార్యకు చెప్పడం, భార్య ప్రళయరూపం దాల్చడం, మళ్ళీ ఎప్పుడూ సరోజను చూడను" అని తాను భార్యకు వాగ్దానం చేయడం గుర్తొచ్చింది. ఏమీ మాట్లాడలేదు. "గత స్మృతులను నెమరువేసుకుంటున్నాడు కాబోలు" అనుకున్నాడు చిదంబరం.

శ్రీనివాస్ సరోజను కలవడానికి ప్రయత్నించలేదు. కాని ఒకరోజు చిదంబరం యింట్లో డిన్నరు పార్టీలో ఆమెను కలవక తప్పలేదు. భార్యకు సరోజను పరిచయం చేసాడు. ఆమె వాళ్ళిద్దరకీ తనభర్తను పరిచయంచేసింది భార్య విదేశ కార్యాలయంలో పనిచేసాడట. కొద్దినెలల క్రితమే సైగాన్ ఉద్యోగం నుంచి తిరిగివచ్చారట. అన్నేళ్ళుగా తాను శ్రీనివాసూ కలుసుకోనట్టుగా కాని, చాలా ఏళ్ళను హఠాత్తుగా మళ్ళీ యిలా తారసపడడం వల్ల తొట్రుపడ్డట్టుగా గాని ఎక్కడా ఆధాయిలే లేవు సరోజలో. అతి మామూలుగా మాట్లాడింది. అతి సహజంగా నవ్వింది. శ్రీనివాస్ కూడా మధ్య మధ్యలో ముఖాన నవ్వుతగిలించుకుంటూ వున్నా


మిత్రులకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

భారత దేశంలో ని ప్రజలు అగరువత్తులు వెలిగించి భగవంతుని పూజించడం ఆచారమై వున్నది. అందులో అంబికా దర్బార్ బత్తి వెలిగించుట మొదలు పెట్టడమంటే వారి వారి అదృష్టమునకు మొదటిమెట్టు అయివున్నది. అంబికా దర్బార్ బత్తి అంటేనే యిప్పుడు ఒక ఉన్నతస్థానం అలంకరించి వున్నది.




తయారుచేయు మరియు ఎగుమతి చేయువారు:

అంబికా కెమికల్ ప్రాడక్ట్సు (రిజిష్టర్డు)

ఏలూరు (ఆంధ్రప్రదేశ్ — ఇండియా) ఫోన్ నెం. 218

ఆ తర్వాత తనకూ భార్యకూ మధ్య జరగబోయే రగడను గురించి కాబోలు ఆలోచించుకుంటూ వున్నారు. సరోజ వెళ్ళిపోయేముందు అననే అంది శ్రీనివాస్ అచ్చంగా "అతిసీరియస్‌గా గవర్నమెంట్ ఆఫీసర్‌లా వున్నారు" అని ఆ తరవాత శ్రీనివాస్ ఎడాయిదు ముఖం సీరియస్‌గా పెట్టినా చిదంబరం సరోజ అన్నమాట గుర్తుచేసి ఆటలు పట్టిస్తున్నాడుకూడా..

ఇంతకీ శ్రీనివాస్ ఇంట్లో సరోజ ఢిల్లీ నగరా గమనంతో గొడవలు బయలు దేరాయి. మళ్ళీ కొత్త వాగ్దానాలు చేసాడు భార్యకి. తాను పూర్తిగా సరోజమాటే మర్చిపోయానని చెప్పాడు "తనని యింతగా రాచి రంపాన పెడితే, ఎప్పుడో తాను అన్నీ తెగించేసుకోవాలని వసుందనీ. తనని సరిగా అర్ధం చేసుకోమనీ బ్రతిమాలుతూ, బెదిరించాడు భార్యకూడా. "నేను మిమ్మల్ని అంతగా ప్రేమిస్తున్నాను. కనుకనే మీరు మరి వరిమిదవయినా ఏ కొంచెం మక్కువ చూపినా భరించలేను... మీరు నన్ను సరిగా చూడడంలేదు: కాని, నన్ను ఏమాత్రం ప్రేమించడం లేదని కాని నేననడంలేదు.... మీరు కేవలం ఏ ఒక్కర్నో ప్రేమించలేరనుకుంటూ. అయినా ఇది నా ఖర్మ" అని తన ధోరణిలో తాను వీలు చిక్కినప్పుడల్లా బాధపడుతూ బాధిస్తూనే వుంది.

శ్రీనివాస్‌కి సరోజని గురించి జ్ఞాపకాలు లేకపోలేదు. ఆవిడపట్ల తనకు కృతజ్ఞతాభావమూ లేకపోలేదు జీవితాన్ని దానిలోని ఒడుదుడుకుల్ని అంత అతిసహజంగా తీసుకోగలిగే సరోజ అంటే తనకి ఎనలేని ఆకర్షణ అయితే అది అంతగా తనని యిప్పుడు కదిలించలేదు. దానికి కాలం ఒక కారణం.... మరొకటి రాగిణి. అసంగతి సరోజను డిన్నరు పార్టీలో చూసినతర్వాత మరీ గట్టిగా తిరిగొచ్చింది. మరుసటిరోజే రాగిణితో చెప్పారు. ఆమెపట్ల కేవలం స్నేహభావమే కాకుండా, అంతకుమించిన ఆత్మీయతకూడా తనలో పెనవేసుకుపోయిందనీ, ఆవిడలేకుండా తానేదో విధంగా బ్రతకలేక పోలేదు కాని, ఆనందంగా మాత్రం బ్రతకలేడనీ. తన భావాలకు అప్పటికి ఒక ఆకృతి చేకూరింది కనుక అసంగతి తన ప్రాణస్నేహితుడు చిదంబరంతో చెప్పేయదలచుకున్నాననీ" మహా ఆవేశంతో యింకేదో చెప్పబోయాడు.

రాగిణి వెంటనే బ్రేక్ వేసింది. శ్రీనివాస్ వాగ్ధోరణికి "నన్నుకూడా ఆలోచించుకోనియండి.... అయినా ఆ చిదంబరం మీకు ప్రాణస్నేహితుడేమోకాని, నాకు కాదుకదా. ఇది నావ్యక్తిగత విషయంకూడా కనుక నాతో చెప్పకుండా చిదంబరం దగ్గర ఏమీ అనకండి నా విషయం ఇలాగా అని" అంది.




**Kaja AyodhyaRamaiah&Son**

*VIJAYAWADA-1*

LAND LORDS AND WHOLE SALE CLOTH MERCHANTS

WHOLE SALE DEALERS:

Buckingham & Carnatic Co. Ltd., Bangalore Woollen Cotton & Silk Mills Co. Ltd.,

*Vastralata Shop No. 158*

*VIJAYAWADA-1*

కాజ అయోధ్య రామయ్య & సన్

విజయవాడ-1

"వినూ .... సారీ .... మిమ్మల్ని గురించి చిదంబరానికి తెలుసు....అంటే ఇలా అనికాదు .... కొంచెం అనుమానం వున్నట్టుంది. మనమీద అయినా మీ ఆమాటకాదని నేను అతనితో చెప్పనని హామీ యిస్తున్నాను. కదా" అన్నాడు.

ఈతెరవెనుకటిభాగవతమంతాచిదంబరానికేంతెలుసు ! అప్పుడప్పుడు తన యింటిప్రక్కన రోజా సంగతులు ఎత్తుతూ వుండేవాడు. "అన్నట్టు ఆ రోజా మీటింగులో చూపించిన రాగిణి ఎవరన్నావూ" అంటూ ఆవిడ్నిగురించి అడుగుతూ వుండేవాడు.

రాగిణి సంగతి ఎత్తగానే శ్రీనివాస్ 'అంటే అంటనట్టు' సమాధానాలిచ్చినా, చిదంబరం దగ్గర రహస్యాలుంచడం అలవాటులేని శ్రీనివాస్ హోటల్లో రాగిణిని తరుచూ కలుస్తూవుంటున్నట్లుగా బయటపెట్టేస్తూ వుండేవాడు. చిదంబరం దగరుండి శ్రీ శ్రీనివాసుల ఉదంతం చిదంబర రహస్యంగానే మిగిలిపోయింది.

రాగిణి దగ్గర శ్రీనివాస్ దాదాపు ఇప్పటికి తను పుట్టు పూర్వోత్తరాలు, వివిధా వ్యక్తులపట్ల వివిధ విషయాలపై తనకుగల భావాలు కలగబోయేభావాలు అన్నీ చెప్పేస్తున్నాడు వరసపెట్టి. ఆ వరసలో చిదంబరం జీవితంకూడా రాగిణికి చాలావరకు కరతలా మలకమైపోయింది.

తనతో తరుచూకూర్చునే అరగంటలో ఒక పావుగంట చిదంబర నామ జపం వినకతప్పదు రాగిణికి....అంతా వింటూవుంటే చివరికి రాగిణికి శ్రీనివాస్‌మీద ప్రేమ పెరిగిందోలేదో కాని శ్రీనివాస్ చిదంబరాలమధ్య కలగాఢ స్నేహంమీద ప్రేమ పెరిగిపోయింది. తన మనోవీధిలో శ్రీనివాస్‌ని ఒక్కడ్ని చూడలేకపోతోంది. చిదంబరాన్నికూడా


మా కాతాదారులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభ సందర్భమున మా హృదయపూర్వక శుభాకాంక్షలు



గడియారముల రిపేరింగ్ మా ప్రత్యేకత
బెంబెక్స్, టేగ్, వాచి చెయిన్‌లు మరియు
హౌస్ గడియారములు హోల్ సేల్ గా అమ్మబడును

తిరుమల ఫ్యాన్సీ స్టోర్సు
పులిపాటివారి వీధి, విజయవాడ_1 ఫోన్ : 8671

సంక్రాంతి శుభాకాంక్షలు




అతనిపక్కన ఊహించుకోలేకుండా.

ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీ శీతాకాలపు చల్లటి ఎండలో చిదంబరానికి ఆఫీసుకు వస్తూవుండగా యాక్సిడెంటయిందని 'వెల్లింగ్టన్' ఆసుపత్రిలో చేర్చాలని కబురుచేరింది రాగిణికి, అట్లా అట్లా ఆఫీసంతా పాకి శ్రీనివాస్ టూర్ లో వుండటాయివెళ్ళాడు .... రాగిణి వెంటనే తనకు కబురాలస్యంగా చేరినా స్కూటరు చేసుకుని ఆసుపత్రికి వెళ్ళింది.

ఇంతా ఆవస్థపడి పాపం వుండలేక వెళితే ఆ చిదంబరం "మీరు మిస్ కాంతా" అన్నాడు.

ఆ క్షణంలోమాత్రం యాక్సిడెంట్ చిదంబరానికేమో కాని తనకే అయినట్టుగా అనిపించింది రాగిణికి. అప్పుడు గుర్తుకొచ్చింది తనని గురించి ఎక్కువగా చిదంబరానికి తెలియబరచకుండా వుండటానికి తనే కట్టుదిట్టు చేసిన సంగతి !

ఎవర్ని తప్పుబట్టగలదు ? తాను పూర్తిగా తేరుకునేలోపలే ఎవరో ఒకావిడ పళ్ళుపట్టుకుని లోపలికివచ్చింది.




సహజంగా ఆయన భార్యేమోనని అనిపించింది రాగిణికి.

చిదంబరం కొంత ఇబ్బందిగా తనని పరిచయం చేయబోతున్నట్టుగా కనిపించాడు. తనని ఎవరని, ఏమని పరిచయం చేయబోతున్నాడోనని కంగారుపడి అలవాటు చొప్పున వెంటనే సంబాళించుకుని, "నా పేరు రాగిణి.... నేను.... ఆఫీసులో పనిచేస్తున్నాను. (ఏ ఆఫీసో చెప్పలేదు)—శాస్త్రి భవన్‌లో ఈయనకి యాక్సిడెంట్ అయిందని చెప్పుకుంటుంటే చూద్దామనివచ్చాను" అంది ఆఫీసుకి క్రింద వుద్యోగి 'ఎక్స్‌ప్లనేషన్' ఇచ్చినట్టుగా.... ఆవిడ ఉత్తమ ఇల్లాలు కనుక ఎవరో వాళ్ళాయనకింద ఆఫీసులో పనిచేసే పిల్లకాబోలులే అని ఒక పెద్దరికపు చిరునవ్వు పారేసి ఊరుకుంది. ఇంతకీ చిదంబరానికి చిన్నపాటి షాకు నుదురుమీద చిన్నగాయం తప్పితే మరేందెబ్బలు తగలలేదు.... ఆ సాయంత్రమే డిస్చార్జ్ చేసేసారు.

యాక్సిడెంట్ మూలంగామాత్రం, రాగిణి ఒక నిశ్చయానికి వచ్చేసింది. తన సంగతి, శ్రీనివాస్ సంగతి తను తరుచుగా శ్రీనివాస్ చెప్పగావిన్న చిదంబరానికి తెలియజెప్పేయాలని తీరాచేస్తే ఈ రాగిణికి శ్రీనివాస్‌మీద గల ప్రేమ సంగతి గుర్తున్నట్టుగా కనపడడంలేదు.

శ్రీనివాస్ టూర్‌నుంచి రాగానే "మీ చిదంబరంతో చెప్పేయండి .... మనం ముగ్గురం మంచి స్నేహితులమని...." అంటుందేమో అత్యంత సహజంగా సహజత్వాన్ని ఆకాంక్షించే శ్రీనివాస్ దానికేమంటాడో! ఆ చిదంబరం మెదడు ఏ విధంగా పనిచేస్తోందో!.... మనసు ప్రవృత్తానికి తెలియదు. (ఫలితాలకు ఎదురు చూడదు).... నాకంటెముందు ఎవరికైనా తెలిస్తే నన్ను మర్చిపోకండి !

షరా:—రాగిణి పూర్వచరిత్ర మనకు తెలియదు, శ్రీనివాస్ జీవిత ప్రవేశాధ్యాయంనుంచే గాని.... అయినా అందరి గత చరిత్రంతో మనకేమిపని ! *

---

## టైంటేబులు

"రైళ్లు సరిగా వేళకి రాకపోయాక ఈ రైల్వే టైంటేబుల్స్ ఎందుకు" నునుక్కున్నాడొక రైలు ప్రయాణీకుడు.

"అలా వుద్రేకపడకండి సార్. రైల్వే టైంటేబిల్స్ వుండటంవల్ల నేకదా మీరు రైళ్ళెంత లేటుగా వస్తున్నాయని అనగలిగారు." అన్నాడొక సహప్రయాణీకుడు.

—శ్రీమతి కల్లూరి మణి.